
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ
సామాన్యుడి ఆయుధం




సంపుటి : 1 సంచిక : 37 | 10-10-2025 | ఎడిటర్: కుమార్ | పేజీలు : 4 | వెల 4 /-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar




## కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా
# ఆదుకుంటాం

### మంత్రి నారా లోకేశ్ భరోసా టీడీపీ కార్యకర్త శేషగిరిరావు కుటుంబానికి పరామర్శ

మనమంతా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులమని, కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా ఆదు కుంటామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్భరోసా ఇచ్చారు. కార్యకర్తలను నేరుగా కలిసి వారి సమస్యలను ఆయన పరిష్కరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇటీవల గుండె పోటుతో మరణించిన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం పాల్వాయిగేట్ గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త నంబూరి శేషగిరిరావు కుటుంబ సభ్యులను ఇవాళ ఉండవల్లి నివాసా నికి లోకేశ్ పిలిపించుకుని మాట్లాడారు. 2024 ఎన్నికల సమయంలో పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేస్తుండగా ఏజెంట్ గా ఉన్న శేషగిరిరావు వీరోచితంగా అడ్డుకున్నారని కొనియాడారు. శేషగిరిరావు మృతితో ఆయన సతీమణి కృష్ణవేణి, కుమారుడు, కుమార్తె, ఇతర కుటుంబ సభ్యులను లోకేశాంటికి పిలిపించు కుని, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకు న్నారు. ధైర్యంగా ఉండాలని, మీ కుటుంబానికి అండగా ఉంటామని, కుటుంబ బాధ్యతను వ్యక్తి గతంగా తాను తీసుకుంటానని లోకేశ్ భరోసా ఇచ్చారు.

## గాజా యుద్ధ విరమణ
# శుభపరిణామం




గాజా యుద్ధ విరమణ శుభపరిణామం అని ప్రధాని మోడీ అభిప్రాయపడ్డారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపా దించిన తొలి దశ శాంతి ఒప్పందంపై ఇజ్రా యెల్, హమాస్ సంతకం చేయడాన్ని భారత ప్రధాని స్వాగతించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఇది ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సమర్థ నాయ కత్వానికి నిదర్శనమని మోడీ పేర్కొన్నారు. ఈ ఒప్పందంతో హమాస్ చేతిలో బందీగా ఉన్న వారందరూ త్వరలోనే విడుదలవుతారని ప్రధాని ఆకాంక్షించారు. గాజా ప్రజలకు మెరుగైన మానవతా సహాయం అందుతుం దని.. శాశ్వత శాంతికి బాటలు పడతాయి అంటూ మోడీ ట్వీట్లో రాసుకొచ్చారు.

## ఏపీలో భారీగా అఖిలభారత సర్వీసు అధికారుల బదిలీ

ఏపీలో అఖిల భారత సర్వీసు అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మొత్తం 31 మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వ్యవసాయశాఖ డైరెక్టర్గా మనజీర్ జిలానీ సామున్, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్గా చక్రధర్బాబు, ఏపీపీఎస్సీ సెక్రెటరీగా రవి సుభాష్, ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీగా శివశంకర్ లోతేటి, పౌరసరఫరాలశాఖ వైస్ ఛైర్మన్గా ఎస్.ఢిల్లీరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్గా పి. రంజిత్బాషా, హౌసింగ్ కార్పొరేషన్ వైస్ సీఎండీగా అరుణ్బాబు నియమితులయ్యారు.



## నకిలీ మద్యంపై తప్పుడు ప్రచారాలు.. ప్రభుత్వం చాలా సీరియస్గా ఉంది: కొల్లు రవీంద్ర

## రైతు సేవా కేంద్రాలు..
# రీ-ఓరియంటేషన్

### అన్నదాతకు మేలు కలిగేలా తీర్చిదిద్దాలి
### భూసారం, ఉత్పాదకత పెరగాలి
### వ్యవసాయ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

అన్నదాతలకు మేలు చేసేలా రైతు సేవా కేంద్రాలను రీ–ఓరియంటేషన్ చేయాలని వ్యవసాయ శాఖ అధికా రులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశిం చారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై ఆధా రపడిన రైతులకు సేవలందించేలా ఆ కేంద్రాలను తీర్చి దిద్దాలని సూచించారు. సచివాలయంలో వ్యవసాయ శాఖ, అనుబంధ రంగాలపై ఇవాళ ఆయన సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్ సాగు, రబీ ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాలపై సమీక్షలో చర్చ జరిగింది. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో గ్రాస్ వాల్యూ అడిషన్ పై సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 11న ప్రధాని మోడీ ప్రారంభించ నున్న పీఎం ధన్ ధాన్య కృషి యోజనపైనా చర్చించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రైతులకు వివిధ రకాల ప్రభుత్వ సేవలు అందించే విషయంలో ఆర్ఎస్కేలే కీలక పాత్ర పోషించాలని సూచించారు. మంచి



పోషక విలువలు అందించటం ద్వారా భూసారం, తద్వారా ఉత్పాదకత పెంచాలని సీఎం కోరారు. సేంద్రియ సాగుపై అవగాహన అన్నదాతకు మేలు ఎ కలిగేలా తీర్చిదిద్దాలి భూసారం, ఉత్పాదకత పెరగాలి వ్యవసాయ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు రసాయన ఎరువుల వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన పెంచాలని అధికారులను "సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణంతో పాటు ఆరోగ్యపరంగా, ఆర్థికంగా కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. ఉండే వారికి పూర్తి స్థాయి అవగాహన ఉండేలా చూడాలని సూచించారు.

## జగన్‌కు
# నిరసనల సెగ

## నర్సీపట్నంలో ఫ్లెక్సీలు ఏర్పాటుచేసిన దళిత సంఘాలు

### డాక్టర్ సుధాకర్ కుటుంబానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్
### ఆయన మరణాన్ని రాజకీయాలకు వాడుకుంటున్నారు : వైసీపీ
### క్రిమినల్ యాక్టివిటీ చేయడం.. దాచేయడం మీకు అలవాటే : టీడీపీ కౌంటర్

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం పర్యటనకు వెళ్లిన మాజీ సీఎం జగన్ కు నిరసన సెగ తగిలింది. నర్సీపట్నంలో ఫ్లెక్సీలతో జగన్కు దళితులు నిరసన తెలిపారు.డాక్టరుధాకర్ కుటుంబానికి క్షమాపణలు చెప్పాలంటూ దళిత సంఘాలు ఆ ఫ్లెక్సీలు ఏర్పాటుచేశాయి.




## ఉప్పాడలో కాలుష్యం..
# వందరోజుల్లోగా పరిష్కారానికి కృషి




మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ' మత్స్యకారులతో మాటా మంతి' కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేటకు వెళ్లి మృతి చెందిన మత్స్యకారుల కుటుంబాలకు బీమా చెక్కులు అందజేశారు. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున 18 కుటుంబాలకు ఆర్థిక సాయం చేశారు. ఉప్పాడ ప్రాంత మత్స్యకారులు తెలిపిన పారిశ్రామిక కాలుష్యంపై.. ఆడిట్ చేయాలని పీసీబీ అధికారులను ఆదేశించారు. వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని కోరారు. 100 రోజుల్లోగా ఈ సమస్య పరిష్కారానికి అవసరమైన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.

## వికృత మనస్తత్వం ఉన్న జగన్‌కు ఏపీ అభివృద్ధి ఇష్టం లేదు

అభివృద్ధిని అడ్డుకునేందుకు జగన్ అనేక కుట్రలు చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. కోర్టుల్లో పిటిషన్లు వేసిన సందర్భాలూ చాలా ఉన్నాయన్నారు. గురువారం మీడియాతో ఆయన మాట్లాడారు."పేదలకు మంచి చేయాలనే పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. మెడికల్ కళాశాల్లో ఎన్ని మొండి గోడలు ఉన్నాయో అందరూ చూశారు.






## ఏపీ పంచాయతీరాజ్ సంస్థలకు రూ.410 కోట్లు విడుదల

కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం తొలి విడత నిధులను విడుదల చేసింది. ఇందులో భాగంగా.. ఏపీ పంచాయతీరాజ్ సంస్థలకు రూ.410 కోట్లు విడుదల చేసింది. ఫలితంగా 13 జిల్లా పరిషత్‌లు, 650 మండల పరిషత్‌లు, 13,092 పంచాయతీలకు లబ్ధి చేకూరనుంది.

10-10-2025

# అయ్యో ఎంత దౌర్భాగ్యం అర్హత ఉన్న అందని పింఛన్...

**- నిరుపేద గిరిజన మహిళ పెన్షన్ కు అనర్హురాలా !!**

**- ధనవంతులకు భూస్వాములకు పింఛన్లు అవసరమా!!**

**- మూల్ నివాసి సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్జ వై కుమార్**

అల్లూరి జిల్లా ప్రజలకి చేరువ ప్రతినిధి

భూములు ఇల్లు ఉన్న బడా బాబులకు లక్షాధికారులకు పెన్షన్లను అందజేస్తున్న ప్రభుత్వం , కనీస అవసరాలు కూడా నోచుకోని గిరిజనులకు పెన్షన్ అందించడంలో వివక్షత చూపడం ఎంతవరకు సమంజసమని మూల్ నివాసి సంగ్ రాష్ట్ర కార్యదర్శి వై కుమార్ ప్రశ్నించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం లింగేటి పంచాయతీ చిలకలమామిడి గ్రామానికి చెందిన తిమిరే. రాజమ్మ కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కనిపించిన అధికారుల్ని చేతులెత్తి మొక్కుతున్న పెన్షన్ మంజూరు చేయడంలో వెనకడుగు వేస్తున్నారు. తన కంటే చిన్న వయసు గలవారు ప్రతినెల తన కళ్ళ ఎదురు పిన్షన్ తీసుకుంటుంటే బరువెక్కిన తన గుండెతో చెప్పులు అరిగేలా తిరగని కార్యాలయం లేదు చెప్పని అధికారులు లేరని బోరున ఆ తల్లి విలపిస్తుంటే కనీసం స్పందించలేని స్థితిలో స్థానిక సచివాలయ సిబ్బంది చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. పేదల ప్రభుత్వమని చెప్పుకునే పరిస్థితి తప్ప ఇటువంటి పేదలకు ఎక్కడ న్యాయం జరిగే పరిస్థితి కనిపించడం లేదనీ. తిరిగి తిరిగి పాపం నాకు న్యాయం చేసే అధికారి లేరేమో అని తనకు తానే కుమిలిపోయే పరిస్థితి నెలకొంది. 60 సంవత్సరాలు కావస్తున్న పెన్షన్ ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వాలు వ్యవహరిస్తుంది అంటే పేదవాళ్ల పై ఈ ప్రభుత్వాలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో నని అర్థం చేసుకోవచ్చు. అధికారుల నిర్లక్ష్యం ప్రభుత్వానికి శాపంగా మారుతుంది. ఇప్పటికైనా సచివాలయ సిబ్బంది ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని త్వరితగతంగా పరిష్కరించే దిశగా వెళ్లాలని లేని పక్షంలో ఈ తల్లి ఆవేదనను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లే పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు.



# సింగరాయకొండలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

కొండేపి ప్రజలకి చేరువ ప్రతినిధి

నేడు సింగరాయకొండలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు మాజీ మంత్రి వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదిమూలపు సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పి.పి.పి విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు దుర్మార్గంగ అప్పగించి రాష్ట్రంలోని పేద విద్యార్థులకు,మెడికల్ విద్యను,పేద ప్రజలకు వైద్యని దూరం చేస్తున్న తరుణంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,వైస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహనరెడ్డి పిలుపు మేరకు ఈనెల 10-10-2025న శుక్రవారం సింగరాయకొండ మండలం పాకాల గ్రామంలో "కోటి సంతకాల సేకరణ అలానే రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి ,మాజీమంత్రి,వైస్సార్సీపీ పి.ఏ.సి సభ్యులు,కొండేపి నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జి డాఎఆదిమూలపు సురేష్ ,కొండేపి నియోజకవర్గం పరిశీలకులు వై వెంక్కటేశ్వరరావు ,సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్ మదాసి వెంకయ్య పాల్గొంటారన్నారు.కావున కొండేపి నియోజకవర్గం 6 మండల పరిధిలోని వివిధ హోదాలో ఉన్న స్టేట్,జిల్లా,నియోజకవర్గం,మండల అనుబంధ విభాగ అధ్యక్షులు,మండల అధ్యక్షులు,మండల కార్యవర్గ సభ్యులు,జడ్పీటీసీలు,ఎంపీపీలు,వైస్ ఎంపీపీలు,సర్పంచ్లు,వార్డ్ మెంబర్లు,సోషల్ మీడియా ప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# కనిగిరి నియోజకవర్గ రహదారుల అభివృద్ధికి 11.30 కోట్లు

**- ఫలించిన ఎమ్మెల్యే కృషి**

కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి

కనిగిరి నియోజకవర్గంలోని ప్రధాన ఆర్ అండ్ బి (ఆర్ అండ్ బి) రహదారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ?11.30 కోట్ల నిధులను మంజూరు చేసింది. సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సహకారంతో ఈ నిధులు ఆమోదం పొందాయి.కనిగిరి నియోజకవర్గంలోని రహదారుల పరిస్థితి గత కొన్నేళ్లుగా అత్యంత దయనీయంగా ఉండేది. గుంతలతో నిండిన రహదారులపై ప్రజలు నరకప్రాయమైన ప్రయాణాన్ని అనుభవించాల్సి వచ్చేది. ఈ పరిస్థితిని మార్చి ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రహదారి సదుపాయాలు అందించాలనే సంకల్పంతో శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషి చేశారు.

ఎమ్మెల్యే నిరంతర కృషి, పట్టుదల కారణంగా నిధులు మంజూరు అయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ని కలసి వినతులు సమర్పించారు. ఆయన నిరంతర కృషి ఫలితంగా కనిగిరి నియోజకవర్గానికి రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఈ క్రమంలో మొత్తం ?11.30 కోట్ల రూపాయల నిధులతో క్రింది రహదారుల అభివృద్ధికి ఆమోదం లభించింది:కనిగిరి నుండి గార్లపేట వరకు 300 లక్షలు,పామూరు టౌన్ (నెల్లూరు రోడ్డు) 280 లక్షలు, సిఎస్ పురం మండలం పెదగోగులపల్లి నుండి సి ఎస్ పురం వరకు 550 లక్షలు కేటాయించినట్లు తెలిపారు.టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే రహదారి పనులు ప్రారంభమవనున్నాయి.కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, నియోజకవర్గ ప్రజల కోసం కృషి చేసిన ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు. అనంతరం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కరపత్రం విడుదల చేశారు.



# ఇండస్ట్రియల్ హబ్‌గా కరేడు

**- పోర్టు ఆధారిత పరిశ్రమలతో ఉపాధి, ఉద్యోగావకాశాలు**

**- వేగవంతంగా భూసేకరణ 515 ఎకరాలకు అవార్డు పాస్**

**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**

నెల్లూరు ప్రజలకి చేరువ ప్రతినిధి

పోర్టు ఆధారిత పరిశ్రమల రాకతో కరేడు గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయని, ఇక్కడ ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. మొత్తం 4800 ఎకరాల భూసేకరణ అవసరం కాగా ఇప్పటివరకు 515 ఎకరాలకు సంబంధించి రైతులకు అవార్డు పాస్ చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరింత వేగంగా భూసేకరణ కొనసాగిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. భూసేకరణకు ప్రభుత్వానికి సహకరిస్తూ మన ప్రాంతాల అభివృద్ధికి ముందుకొస్తున్న రైతులకు కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుతో ప్రత్యక్షంగా వేలాది ఉపాధి, ఉద్యోగాలు స్థానిక యువతకు లభించనున్నాయి. పరోక్షంగా అనేక ఉపాధి అవకాశాలు వ్యాపారాలు, రవాణా, సేవా రంగాల్లో ఏర్పడతాయి. ఇది కేవలం కరేడుకు మాత్రమే కాకుండా, మొత్తం జిల్లాకు ఒక పెద్ద ఆర్థిక బలం కలిగించనుంది. భూములు కోల్పోయిన వారికి భరోసా పరిశ్రమల కోసం తమ భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందిస్తోంది. సంతృప్తికరమైన నష్టపరిహారం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలతో భూములు ఇచ్చిన కుటుంబాలకు తగిన భద్రతతో పాటు భరోసా కల్పిస్తోంది. గతంలో 397 ఎకరాలకు అవార్డు పాస్ చేయగా, తాజాగా మరో 118 ఎకరాల భూములకు సంబంధించి రైతులకు అవార్డు పాస్ చేసినట్లు చెప్పారు. మొత్తం 515 ఎకరాలకు అవార్డు ప్రక్రియ పూర్తయినట్లు చెప్పారు. మన గ్రామాల సమగ్ర అభివృద్ధి ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త నాంది పలుకనుంది. రోడ్లు, విద్యుత్, నీరు వంటి మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయి. దీనితోపాటు చిన్న చిన్న వ్యాపారాలు, స్టార్టప్ కంపెనీలు కూడా వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు లభించడం ద్వారా వారు పరిశ్రమల్లో ఎక్కువగా ఉద్యోగాలు పొందుటకు అవకాశాలు కలవు. కరేడు గ్రామంలో ప్రారంభమైన ఈ భూసేకరణ భవిష్యత్తు తరాల కోసం ఒక అభివృద్ధి పథం. పరిశ్రమల రాకతో వేలాది కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు జీవనోపాదికి స్థిరపడతాయి. రైతులకు నష్టపరిహారం అందించడంతో పాటు, ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా ప్రభుత్వం సమగ్రాభివృద్ధికి కృషిచేస్తోందని కలెక్టర్ అన్నారు.





**టౌన్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అధ్యక్షతన జరిగిన ఈ మీడియా సమావేశం లో రాచ మళ్ళా శ్రీనివాసులు రెడ్డి, షేక్ జంషీర్ అహ్మద్, చిరంజీవి, రోషన్ సంధాని, తమ్మినేని వెంకట్ రెడ్డి, బుల్లా బాల బాబు, షరీఫ్, అచ్చాల రవి, తెలుగు మహిళలు కరణం అరుణ, దొరసాని, వాజిద, 20 వార్డు ల అధ్యక్షులు, బూత్ ఇంచార్జిలు, *KSS* సభ్యులు తదితరులు పాల్గొన్నారు**

# జిల్లాస్థాయిలో మొదటి బహుమతి సాధించిన గీతం స్కూల్

సింగరాయకొండ ప్రజలకు చేరువ ప్రతినిధి

ప్రకాశం జిల్లా క్విజ్ కాలేజీలో మూడు రోజులపాటు ఐ ఎస్ ఆర్ ఓ క్విజ్ ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో సైన్స్ ఎక్స్పో. డ్రాయింగ్ కాంపిటీషన్. పోస్టర్ మేకింగ్ పోటీలు జరగగా స్థానిక సింగరాయకొండ కు చెందిన గీతం స్కూల్ విద్యార్థులు జిల్లాలో సైన్స్ ఎక్స్పోలో జిల్లా స్థాయిలో మొదటి ప్రైజ్ సొంతం చేసుకొని మరోసారి చత్త చాటారు. అదేవిధంగా మిగతా కాంపిటీషన్లో ఏడు ప్రైజ్ సొంతం చేసుకుని గీతం అంటే టెక్నాలజీ టెక్నాలజీ అంటే గీతమని మరోసారి నిరూపించారు ఐ ఎస్ ఆర్ ఓ టీం ఒక చిన్న గ్రామంలో సైన్స్ టెక్నాలజీకి సంబంధించి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గీతం స్కూల్ యాజమాన్యానికి అలాగే విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అలాగే ప్రైజ్ సాధించిన విద్యార్థులకు గీతం స్కూల్ చైర్మన్ లక్ష్మణ్ ప్రిన్సిపల్ తాజీరుద్దీన్ అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.



# ఎస్ జి ఎస్ ఎస్ ప్రజలకు ఎంతో ఉపయోగం

**- ఎంపీడీవో**

పొన్నలూరు ప్రజలకి చేరువ ప్రతినిధి

భారత ప్రభుత్వం 2017 లో జి.ఎస్.టి అమలు చేసిన తరవాత అత్యంత ముఖ్యమయిన పన్ను సంస్కరణాలలో ఒకటైన జి.ఎస్.టి 2.%ా% ను 2025 సెప్టెంబర్ 22 నుండి దేశవ్యాప్తంగా అమలు చేసింది.ఈ సంస్కరణల ప్రయోజనాలు ప్రతి పౌరునికి చేరేలా అవగాహన కల్పించటానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం " సూపర్ జి.ఎస్.టి సూపర్ సేవింగ్స్(ఎస్ జి ఎస్ ఎస్)" కార్యక్రమాన్ని ప్రారంభించినది. ఈ కార్యక్రమం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా,నియోజకవర్గ,మండల స్థాయి లలో ఎలక్ట్రానిక్స్ వస్తువుల ప్రదర్శన విక్రయాలు నిర్వహించి, పన్ను తగ్గింపు వలన వచ్చిన స్పష్టమైన ప్రయోజనాలని ప్రజలకు అందజేయడం లక్ష్యం.ఎలక్ట్రానిక్స్ లో " సూపర్ జి.ఎస్.టి సూపర్ సేవింగ్స్ (ఎస్ జి ఎస్ ఎస్)"కార్యక్రమంలో భాగంగా ఈనెల 10,11 తేది లలో పొన్నలూర్ సచివాలయ కార్యాలయ ప్రాంగణంలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు ధరల ప్రదర్శన నిర్వహించబడును




# ఈ ఈ నీ అభినందించిన 1104 యూనియన్ సభ్యులు

కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి



డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నూతన బాధ్యతలను స్వీకరించిన ఏ.వీరయ్య ని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ - 1104 సభ్యులు గురువారంమర్యాదపూర్వకముగా కలిసారు . అనంతరం బొకేని అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో కందుకూరు డివిజన్ 1104 యూనియన్ కార్యదర్శి డి. మనోహర్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ వి.మనీష్ బాబు, ఎస్.కె బషీర్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఏ .రమణారెడ్డి ప్రాంతీయ కార్యవర్గ సభ్యులు ఎన్.వి సత్యనారాయణ, ఇ. సుధాకర్, డి.వికిషోర్ , డివిజన్ లోని అన్ని సెక్షన్స్ లోని కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం లో పౌష్టికాహార మాసోత్సవాలు

**- సూపర్వైజర్ ఎస్. కె.షకీలా బేగం**



కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి

కందుకూరు ప్రాజెక్టు ఏ సెక్టార్ లోని రెవెన్యూ కాలని అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ ఉషారాణి ఆదేశాల మేరకు సూపర్ వైజర్ ఎస్.కె షకీలా బేగం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురువారం యాక్టివిటీ ఊబకాయం ఇందులో భాగంగా ఊబకాయం ఉన్న వాళ్ళు నూనెలు చక్కెర వినియోగం తగ్గించాలని చిరుధాన్యాలు ఆకుకూరల కూరగాయలు పండ్లు ఎక్కువగా వాడాలని అలాగే చిరు ధాన్యాల వంటల ప్రదర్శనల ద్వారా కూడా తెలియజేసినాము .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సునీత నీలిమ ఈశ్వరమ్మ పుష్పలత రోహిణి సుజాత గర్భవతులు బాలింతలు 7నెల నుండి 6సంవత్సరాల పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయిస్తే చర్యలు : ఎస్సై హనుక్

పొన్నలూరు : ప్రజలకి చేరువ ప్రతినిధి



పొన్నలూరు మండలంలో అనుమతులు లేకుండా బాణసంచా నిల్వచేసిన,అమ్మిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయనీ ఎస్సై హనూక్ హెచ్చరించారు. మండలంలోని పలు దుకాణాలను గురువారం ఎస్సై హనుక్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాణాసంచా విక్రయించే వారికి ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేశారు. నిబంధనం అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముందుగా అనుమతులు పొంది నిబంధన మేరకు విక్రయించాలని ప్రమాద నివారణ చర్యలు ఏర్పాటు చేయాలని సూచించారు.

# సింగరాయకొండ లో వైసిపి కోటి సంతకాల సేకరణ

**- మండల కన్వీనర్ మల్లికార్జున రెడ్డి**

పొన్నలూరు ప్రజలకి చేరువ ప్రతినిధి



కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పి.పి.పి విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు దుర్మార్గంగ అప్పజెప్పి రాష్ట్రంలోని పేద విద్యార్థులకు,మెడికల్ విద్యను అలానే పేద ప్రజలకు వైద్యని దూరం చేస్తున్న తరుణంలో మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి పిలుపు మేరకు రేపు అనగా 10-10-2025 శుక్రవారం నాడు సింగరాయకొండ మండలం పాకాల గ్రామంలో "కోటి సంతకాల సేకరణ అలానే రచ్చబండ కార్యక్రమం" కలదు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మాజీమంత్రి ఆదిమూలపు సురేష్ పాల్గొంటారు. కనుక మండలంలోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలోని వివిధ హోదాలో పదవులు ఉన్న ప్రతి నాయకుడు, కార్యకర్త, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలనీ మల్లికార్జున రెడ్డి కోరారు

# అనుమతులు లేకుండా టపాసులు అమ్మితే చర్యలు

**- ఎస్ ఐ ఎం వెంకటేశ్వర నాయక్**

సి ఎస్ పురం, ప్రజలకు చేరువ ప్రతినిధి



మండలంలో ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా టపాసులు అమ్మడం చట్టరీత్యా నేరమని, ఎవరైనా అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని స్థానిక ఎస్సై ఎం వెంకటేశ్వర నాయక్ హెచ్చరించారు మండల కేంద్రమైన సిఎస్పురం లో గురువారం ఎస్సై ఎం వెంకటేశ్వర నాయక్ పలు షాపులు తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ ఎంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ త్వరలో వచ్చే దీపావళి పండుగ సందర్భంగా ఎవరూ కూడా అనుమతులు పొందకుండా క్రాకర్స్ అమ్మరాదని,అనుమతులు పొంది తగు జాగ్రత్తలతో వ్యాపారం చేసుకోవాలన్నారు. పేలుడు పదార్థాలు నిల్వ ఉంచి,అమ్మే ప్రాంతాలలో చుట్టుపక్కల వారికి కూడా అపాయం సంభవించే అవకాశం ఉంటుంది. మండలంలోఎవరైనా ప్రజలు క్రాకర్స్ అమ్ముతున్న,నిల్వ చేసి ఉన్న యెడల ఎస్సై కానీ,లేదా డైల్ 112 కి గాని కాల్ చేసి సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచి క్రాకర్స్ ను నిలువ ఉంచిన, అనుమతులు లేకుండా అమ్ముతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి మండలంలో టపాకాయలు అమ్ముతున్నట్లు మరియు నిల్వ ఉంచినట్లయితే తనకు సమాచారం ఇవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నరసింహారెడ్డి స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు

# గంగిరెడ్డిపల్లి పాఠశాలను తనిఖీ చేసిన ఎం ఈ ఓ

ఉదయగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి



ఉదయగిరి పరిధిలోని మండల గంగిరెడ్డిపల్లి ప్రాథమిక విద్యాశాఖ అధికారి టి వెంకటేశ్వర్లు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గవిద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ క్రమశిక్షణగా ప్రతిరోజు యూనిఫామ్ వేసుకుని పాఠశాలకు రావాలని, రోజు ఉదయం సాయంత్రం పూట ఇంటి వద్ద హోంవర్క్ పూర్తి చేసి చదువుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థుల వర్క్ బుక్ కరెక్షన్స్ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ తప్పుగా రాసిన విద్యార్థులకు సందేహాలను నివృత్తి చేస్తూ వివరించాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. లైబ్రరీ బుక్స్ తరల్ కు సంబంధించిన కార్డులు పుస్తకాలను విద్యార్థులకు ప్రతిరోజు ఇస్తూచదివించాలని తెలియజేశారు. పాఠశాల అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేటెడ్ గా ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వాలంటరీ జ్యోతి పాల్గొన్నారు.

# మొక్కుబడిగా సర్వసభ సమావేశం

ఉదయగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి

ఉదయగిరి నియోజకవర్గ సీతారాంపురం మండల ఎంపీపీ చితంరెడ్డి పద్మావతి అధ్యక్షతన గురువారం నిర్వహించిన సర్వసభ సమావేశం మొక్కుబడిగా నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు తమ అభివృద్ధి పనుల నివేదికను సభలో చదివి వినిపించారు. ముఖ్యంగా గ్రామపంచాయతీలో త్రాగునీరు, వీధిలైట్లు, డ్రైనేజీలు, విద్యుత్, ఉపాధి హామీల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటిని త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఎంపీపీ సూచించారు. ఈ సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు అభివృద్ధిపై సర్పంచులు, ఎంపీటీసీలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని శాఖల అధికారులు సమావేశానికి ఎందుకు హాజరు కాలేదని పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు సభ్యులు గళమెత్తి ప్రశ్నించారు. గ్రామాలలో విద్యుత్ సమస్యల అధికంగా ఉన్నాయని విద్యుత్ అధికారులు స్పందించి సమస్యలను తీర్చాలని సమావేశం దృష్టికి తీసుకురావడం జరిగింది. అదేవిధంగా విద్యాశాఖ వ్యవస్థలో కూడా ఉన్న సమస్యలను అధికారులు పరిష్కరించాలని సర్పంచులు కోరడం జరిగింది .మరి ప్రాముఖ్యంగా మండల కేంద్రమైన సీతారాంపురం లో ప్రయాణికులకు , యాత్రికులకు, ప్రజలకు బస్టాండ్లో కనీస సౌకర్యాలు కూడా లేవని అనేక ప్రాంతాల నుంచి వస్తున్నా ప్రజలకు ప్రజా మరుగుదొడ్లు కూడా అందుబాటులో ఉన్నా నిరుపయోగంగా ఉన్నాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేవాళ్ళకు కూడా మరుగుదొడ్లు లేక స్త్రీలు, పెద్దలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందికి లోనవుతున్నారన్నారని ప్రజలు



వాపోతున్నారు. ప్రజలు మండలంలోని కొన్ని గ్రామాలలో చిన్నారులు, మధ్య వయస్కులు, వృద్ధులు, జలుబు, దగ్గు,జ్వరాలతో బాధపడుతున్నారని కొందరు ప్రజలు మండిపడుతున్నారు. మండలంలో నేషనల్ హైవేలు పూర్తయిన తర్వాత అనేక విధాలుగా రోడ్డు ప్రమాదాలు రోజురోజుకి మితిమీరిపోతున్నాయని వాటి నియంత్రణకు హైవే అథారిటీ అధికారులు ,నిర్వాహకులు త్వరగా చొరవ చూపాలని కోరారు. కావున ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని ఎంపీపీ అధికారులకు సూచించారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి, జడ్పిటిసి రమణారెడ్డి, ఉపాధ్యక్షులు బసిరెడ్డి కృష్ణారెడ్డి, మారంరెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ సోమనబోయిన రాజశేఖర్,ఇంచార్జ్ ఎంపీడీవో చంద్రశేఖర్ ,ఎంపీటీసీలు , పంచాయతీల సర్పంచులు మరియు కోన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నత్త నడకన దర్శి తిమ్మక్క పల్లి అంగన్వాడీ భవనం

**- చంద్రశేఖరపురం ప్రజలకు చేరువ ప్రతినిధి**



దేవుడు వరమిచ్చిన పూజారి వరమివ్వ లేదన్న దీనస్థితి కాంట్రాక్టర్ రమణయ్య ఆ దీ నంలో నూతన అంగన్వాడీ భవనం చంద్రశేఖరపురం మండలం లోని దర్శితిమ్మక్కపల్లి గ్రామ నూతన అంగన్వాడీ భవనం పరిస్థితి ఘోరాతి ఘోరంగా వున్నది. మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు హాయాంలో నూతన భవనం పూజలు తో నిర్మాణం మొదలు పెట్టడం జరిగింది. భవనం కాంట్రాక్టర్ ఉద్ది రమణయ్య తనదైన శైలిలో సంబంధిత డిపార్ట్మెంట్ కు చుక్కలు చూపించుచున్నాడు. కారణం 10సంవత్సరాలనుండి ఈ రోజు వరకూ నిర్మాణాన్ని తుదిముట్టించక కాలయాపన చేయుచున్నాడు. డెబ్బై ఐదు శా తం భవనం నిర్మాణం పూర్తి ఐనను నిమ్మకు నీరేతినట్లు వ్యవహరిస్తూ వున్నాడు. కానీ ఫలితంసూన్యం. అంగన్వాడీ భవనాన్ని తన ఆ దీనంలో ఉంచుకొని 25 శా తం పని పూర్తి చెయ్యకుండా డిపార్ట్మెంట్ నిర్ణయాన్ని పేడ చెవిన పెట్టి ఎవ్వరు ఎమిచెప్పిన ను వినడంలేదు. ఈ సీతయ్య ఎవ్వ రి మాట వినడన్న రీతిలో భవనాన్ని తన సొంత ఇంటిగా మార్చు కోవడం రమణయ్య కు పరిపాటిగామారింది. ఎవ డెమైతే నాకేంటి అన్నట్లు నిర్లక్ష్యం వైఖరి అవ లంబించుచున్నాడు. అసలు విషయం నకు వస్తే అక్కడ వున్న కార్యకర్త ఆయా పరిస్థితి నుయ్యా గొయ్యా అనే చందంగా దీనా లాపంతో వున్నారు. కార్యకర్త శైలజ పరాయి కొంపలో అంగన్వాడీ పిల్లలతో స్కూల్ జరుపుతూ కాలం వెళ్ళబుచుకోవాల్సిన పరిస్థితులు దాపురించినవి. ఆ భవనం పరిస్థితి కూడా స్లాబు పెచ్చులు ఊడిపోయి ఎ సమయలో ఎమి జరుగుతుందేమోనని కార్యకర్త ఆయా పిల్లలు అరచేతిలో ప్రాణం పెట్టుకొని బ్రతుకు తున్నారు. ఇ ప్పటికైనాసంబంధిత రాజకీయ నాయకులు అధికారులు కల్పించుకొని కాంట్రాక్టర్రమణయ్య చేయు వ్యవహారాన్ని తొలగించి నూతన భవనంలో అంగన్వాడీ జరిపించు లాగున చర్యలు తీసుకుంటారని గ్రామప్రజలు విన్నవించు కొనుచున్నారు. ఈ విషయం వెలిగండ్ల సీడీపీఓ ను వివరణకై ఫోన్ చెయ్యగా ఉదయం 12 గంటలకు స్విచ్ ఆఫ్ మరియు సాయంత్రం 5.56కు ఫోన్ లిఫ్ట్ చెయ్యకపోవడం గమనార్హం.

# దారకాణిపాడులో మానవత్వానికి మచ్చగా మిగిలిన ఘోర ఘటన

**- ఆమ్ ఆద్మీ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ మహేశ్వరరావు**

కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి

కందుకూరు నియోజకవర్గం దారకాణిపాడు గ్రామంలో చోటుచేసుకున్న ఈ దారుణ సంఘటన మానవత్వానికి మచ్చగా మిగిలింది. మిత్రుడి భార్యతో అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా, ప్రాణాలు తీసే స్థాయికి వెళ్లడం అమానుషం. నిందితుడి గత చరిత్రను పరిశీలిస్తే, అతనికి నేరప్రవృత్తి ఉన్నట్లు స్పష్టంగా కనపడుతుంది. బాధిత మహిళ భర్తతో పాటు అతని తమ్ముళ్లను నమ్మించి పిలిపించి, కారుతో తొక్కించి చంపే ప్రయత్నం చేయడం, అదికూడా చనిపోయేవరకు నిర్దయగా తొక్కించడం అతని మానసిక దారుణతను చూపిస్తుంది. ఇలాంటి వ్యక్తిని కఠిన చట్టాలతో శిక్షించకపోతే, రేపు మిగతా కుటుంబ సభ్యుల ప్రాణాలకే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుని నిందితుడిని కఠినంగా శిక్షించాలి అని మేము డిమాండ్ చేస్తున్నాము. తప్పు చేసిన వారిని నిందితులుగా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత. బాధిత కుటుంబానికి కుల, మత, రాజకీయ భేదాలు లేకుండా అందరూ అండగా నిలవాలి. ఆమ్ ఆద్మీ పార్టీగా మేము బాధిత కుటుంబానికి సంపూర్ణ మద్దతుగా ఉంటామని, త్వరలో వారిని ప్రత్యక్షంగా పరామర్శిస్తానని తెలియజేస్తున్నాను. ఇంకా ప్రభుత్వం తక్షణమే గాయపడిన ఇద్దరి చికిత్స ఖర్చులను భరించాలి. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి వారికి ఆర్థిక సహాయం,



అలాగే ఒక ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కూటమి నాయకులను కోరారు.

# పేద విద్యార్థుల సంక్షేమంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ





**- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి

అంబేద్కర్ గురుకులాలు, ఎస్సి సంక్షేమవసతి గృహాల్లో వాటర్ ఇన్ లైన్ క్లోరినేషన్, సివేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్స్ ఏర్పాటుకు టాటా ట్రస్ట్ ముందుకొచ్చింది. గురువారం నాడు వెలగపూడి సచివాలయంలో టాటా ట్రస్ట్ ప్రతినిధులు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలు, ఎస్సి సంక్షేమవసతి గృహాల్లో వాటర్ ఇన్ లైన్ క్లోరినేషన్, సివేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్స్ ఏర్పాటు, గురుకులాలు, వసతి గృహాల్లో వంట మనుషులకు నాణ్యమైన ఆహారం తయారీపై శిక్షణ, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కి టెక్నికల్ సపోర్ట్ కి టాటా ట్రస్ట్ సహకారం అందించే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. కుప్పం, కొండపి నియోజకవర్గాల్లోని గురుకుల పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్ట్ గా సివేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని మంత్రి స్వామి కోరారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాంఘిక సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య , ఆరోగ్యం, పోషణకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేద విద్యార్థుల విద్య, సంక్షేమంపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని తెలిపారు. పేద విద్యార్థుల అభ్యున్నతే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# కనిగిరి నియోజకవర్గ రహదారుల అభివృద్ధికి 11.30 కోట్లు

**- ఫలించిన ఎమ్మెల్యే కృషి**

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

కనిగిరి నియోజకవర్గంలోని ప్రధాన ఆర్ అండ్ బి (ఆర్ అండ్ బి) రహదారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ?11.30 కోట్ల నిధులను మంజూరు చేసింది. సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సహకారంతో ఈ నిధులు ఆమోదం పొందాయి.కనిగిరి నియోజకవర్గంలోని రహదారుల పరిస్థితి గత కొన్నేళ్లుగా అత్యంత దయనీయంగా ఉండేది. గుంతలతో నిండిన రహదారులపై ప్రజలు నరకప్రాయమైన ప్రయాణాన్ని అనుభవించాల్సి వచ్చేది. ఈ పరిస్థితిని మార్చి ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రహదారి సదుపాయాలు అందించాలనే సంకల్పంతో శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషి చేశారు. ఎమ్మెల్యే నిరంతర కృషి, పట్టుదల కారణంగా నిధులు మంజూరు అయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ని కలసి వినతులు సమర్పించారు. ఆయన నిరంతర కృషి ఫలితంగా కనిగిరి నియోజకవర్గానికి రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఈ క్రమంలో మొత్తం 11.30 కోట్ల రూపాయల నిధులతో క్రింది రహదారుల అభివృద్ధికి ఆమోదం లభించింది:కనిగిరి నుండి గార్లపేట వరకు 300 లక్షలు,పామూరు టౌన్ (నెల్లూరు రోడ్డు) 280 లక్షలు,



సిఎస్ పురం మండలం పెదగోగులపల్లి నుండి సి ఎస్ పురం వరకు 550 లక్షలు కేటాయించినట్లు తెలిపారు.టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే రహదారి పనులు ప్రారంభమవనున్నాయి.కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, నియోజకవర్గ ప్రజల కోసం కృషి చేసిన ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు. అనంతరం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కరపత్రం విడుదల చేశారు.

# కూటమి ప్రభుత్వం ప్రజల జీవితాలతో ఆటలాడుతుంది

**- కల్తీ మద్యం త్రాగి జనం చనిపోయిన ప్రభుత్వంలో చలనం లేదు !**

**- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏమయ్యాడు?**

**- ద్వజమెత్తిన కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల**

**(కనిగిరి ప్రజలకు చేరువ)**

రాష్ట్రములో కల్తీ మద్యం విక్రయిస్తూ కూటమి నేతలు ప్రజల జీవితాలతో ఆటలాడుతున్నారని వైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గురువారం ఆయన ఒక ప్రకటనలో ద్వజమెత్తా రు. రాష్ట్రంలో మద్యం మాఫియా నడుస్తోందని, కల్తీ మద్యం ఫ్యాక్టరీలను ఏర్పాటుచేసి, ప్రైవేట్ షాపుల నుండి బెల్ట్ షాపుల వరకు సప్లై చేసి ప్రజల ప్రాణాలను కుటమినేతలు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికలసమయంలో నాణ్యమైన మద్యాన్ని సరసమైనా ధరలకే ఇస్తామని వింత వాగ్దానంతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు 16నెలలుగా నకిలీ మద్యం ఎరులైపారిస్తున్నారని ఆరోపించారు.నెల్లూరు, అన్నమయ్య జిల్లాలో కల్తీ మద్యం త్రాగి నలుగురు మృతి చెందిన రాష్ట్ర ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేకపోవడం చొచనియమన్నారు.వైఎస్సార్‌సీపీ హయాంలో బూంబూం అంటూ



విమర్శలు గుప్పించిన కూటమి నాయకులు ఇప్పుడూ అదే బ్రాండ్ అమ్ముతున్నారని ఎద్దేవా చేశారు. రాయలసీమలో నకిలీ మద్యం ప్లాంట్లు రెండు బయటపడటం,ఉత్తరాంధ్ర లోనూ నకిలీ మద్యం ప్లాంట్లు ఉన్నాయని తేలడంతో రాష్ట్రంలో మద్యం ప్రియుల వెన్నులో వణుకు పుడుతోందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వమే నకిలీ మద్యాన్ని ప్రోత్సాహిస్తుంటే కూటమి ప్రభుత్వంలో ఉండి సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎక్కడున్నాడు మద్యం మరణాలపై ఎందుకు నోరుమెదపడంలేదని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బెల్ట్ షాపులు రద్దు చేయాలని,కల్తీ మద్యాన్ని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు

# హెచ్ఐవి పై విద్యార్థులకు అవగాహన సదస్సు

**చీడికాడ ప్రజలకి చేరువ ప్రతినిధి**

రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలతో జిల్లా ఎయిడ్స్ నిర్మూలన సంస్థ ఎస్వీడీఎస్ సిసి అనకాపల్లి ఆధ్వర్యంలో విద్యార్థులు కు హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చీడికాడ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల తో పాటు వరాహపురం ,మంచాల, కోనాం, సిరి జా, గదబోరు మొదలగు గ్రామాలలో మండల విద్యాశాఖ అధికారి బొంజుబాబు అలాగే పాఠశాల సిబ్బంది సమక్షంలో విద్యార్థులకు హెచ్ఐవి పై ప్రచార వాహనం ద్వారాద అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ మహాలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు హెచ్ఐవి ఏ విధంగా సోకుతుందని హెచ్ఐవి సోకితే జరిగే పరిణామాలలో వివరించారు. ముఖ్యంగా హెచ్ఐవి నాలుగు రకాలుగా వ్యాప్తి చెందుతుందని ఒకటి తల్లి నుండి బిడ్డకు అలాగే కలుషిత రక్తమార్పిడి కలుషిత ఇంజక్షన్ సిరంజీ ల ద్వారా రక్షణ లేని లైంగిక కార్యకలాపల ద్వారా సోకుతుందని తెలిపారు అంతేకాకుండా హెచ్ఐవి గురించి విద్యార్థులు క్షుణ్ణంగా తెలుసుకొని మీ తల్లిదండ్రులకు కూడా అవగాహన తెలియజేయాలన్నారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో క్రమశిక్షణతో మెలిగి ఆరోగ్యం పట్ల అవగాహన ఏర్పరచుకొని హెచ్ఐవి గురించి కూడా




తెలుసుకొని హెచ్ఐవి వైరస్ కు దూరంగా ఉండాలని వీటిపై సంపూర్ణంగా అవగాహన తెలుసుకొని జీవించాలన్నదే ప్రభుత్వం తెలియజేస్తుందన్నారు. అనంతరం వరాహపురం ,మంచాల, కోనాం, సిరి జా గదబోరు మొదలగు గ్రామాలలో కూడా హెచ్ఐవి పై అవగాహన కల్పించడం జరిగింది కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిబ్బంది తో పాటు కోణం గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది విద్యార్థులు తో పాటు వివిధ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలలో హెచ్ ఐ వి, ఎయిడ్స్, డ్రగ్స్ పై అవగాహన

**ఉలవపాడు ప్రజలకి చేరువ ప్రతినిధి**

ఉలవపాడు మండలంలో భీమవరం గ్రామంలో ఉన్న హై స్కూల్లో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారి ఆధ్వర్యంలో స్కూల్ హెచ్ఎం బి, సుబ్బారావు సహకారంతో హెచ్ ఐ వి, ఎయిడ్స్, డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెచ్ యం మాట్లాడుతూ హెచ్ ఐ వి ఇన్ ఎయిడ్స్ గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, యువత ఇలాంటి వ్యాధులుకు గురి కాకుండా ఉండాలని హెచ్ ఐ వి అనేది అంటువ్యాధి కాదని అంటించుకొను వ్యాధి అని ఎవ్వరు కూడా ఇలాంటి వ్యాధులుకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసినారు స్థానిక లింక్ వర్కర్ వీరమల్లు రవీంద్ర మాట్లాడుతూ హెచ్ ఐ వి ఎయిడ్స్ తో జీవిస్తున్న వారి పట్ల వివక్షత చిన్న చూపు చూడకూడదు అని , హెచ్ ఐ వి అనేది ఒక వైరస్ అని ఇది ఒకరి నుండి మరొకరికి నాలుగు మార్గాల ద్వారా వ్యాప్తి చెందుతుంది అని, హెచ్ ఐ వి పూర్తి నివారణకు మందు లేదు అని నివారణ ఒక్కటే మార్గం అని ఆ నివారించగలిగినది , మన ప్రవర్తన అని, హెచ్ ఐ వి తో జీవిస్తున్న వారికి పూర్తి హక్కులు



కల్పిస్తూ భారత్ ప్రభుత్వం వారు, హెచ్ ఐ వి, ఎయిడ్స్ నివారణ చట్టం 2017 సంవత్సరం చట్టం చేయడం జరిగినది అని హెచ్ ఐ వి తో జీవిస్తున్న వారికి ప్రభుత్వం వారు ఎ ర్ టి మందులు ఉచితంగా ప్రతి నెల పంపిణీ చేయడం జరుగుతుందని అని, మనకు దగ్గరగా,సింగరాయకొండ, కందుకూరు, ఒంగోలు హాస్పిటల్ లో ఏ ర్ టి మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు, హెల్త్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


# 8 వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం

**సూపర్వైజర్ యు. ప్రభావతి**




**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి** 8 వ రాష్ట్రీయ పోషణ మహా కార్యక్రమం సిడిపిఓ ఉషారాణి ఆదేశాల మేరకు చుట్టుకుంటా అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ యు ప్రభావతి కార్యక్రమం నిర్వహించారు గురువారం కార్యక్రమం ఊబకాయం నూనెలు చక్కెర పదార్థాలు తక్కువగా వాడాలని పిల్లలకు ఆరోగ్యకరమైన పోషక విలువలలో ఉన్న ఆహారమును అందించి వాళ్ళని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని చెప్పడమైనది ఈ విషయాలన్నీయు సూపర్వైజర్ ప్రభావతి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమానికి తల్లులు ఏ డబ్ల్యు డబ్ల్యు రజిని రాజేశ్వరి ప్రశాంతి సుభాషిని హసీనా పాల్గొన్నారు.

# శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం విరాళం



**గుడ్లూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**

గుడ్లూరు మండల కేంద్రంలో అతి పురాతన పవిత్ర దేవస్థానం శ్రీ నీలకంఠేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం గుడ్లూరు గ్రామ వాస్తవ్యులు ఆర్ఎంపీ డాక్టర్ గా వైద్య సేవలు అందిస్తున్న తంగేళ్ల వెంకట విజయరామరాజు ధర్మపత్ని ఆనంద గంగాభవాని వారి కుమార్తెలు ప్రతిమ, ప్రణీత కలిసి రూ. 11111/- విరాళంను ఆలయ జీర్ణోద్ధారణ కమిటీ సభ్యులు మేకపోతుల రాఘవయ్య కు అందజేసి రసీదు స్వీకరించడం జరిగింది. వారిని వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఆ నీలకంఠేశ్వర స్వామి దివ్య ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పువ్వాడి చిన్నవేణు పాల్గొన్నారు.

# చాకలి పాలెం లో పోషణ మాసోత్సవాలు

**- సూపర్వైజర్ ఎల్. లక్ష్మీదేవి**

**కందుకూరు,ప్రజలకి చేరువ ప్రతినిధి**



కందుకూరు ప్రాజెక్ట్ అర్బన్ బి సెక్టార్ లోని చాకలి పాలెం అంగన్వాడీ కేంద్రంలో గురువారం సి డి పి ఓ కే ఉషారాణి ఆదేశాల మేరకు రాష్ట్రీయ 8వ పోషణ మాహ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమం లో భాగంగా సూపర్వైజర్ యల్ లక్ష్మి దేవి మాట్లాడు తూ ఊభాకాయం రాకుండా ఉండాలి అంటే చక్కర వినిపించడం తగ్గించాలి. సమతుల్యాహారం ఎక్కువ గా తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల లో అందించే ఆహారం వినియోగించుకోవాలని, తెలియచేయడం జరిగినది. అనంతరం తల్లుల కు టేక్ హొమ్ రేషన్ అందచేయడం జరిగినది. ఈ కార్యక్రమా నికి అంగన్వాడీ కార్యకర్త ఎం బేబీ ఝాన్సీ, ఆయా రమాదేవి తల్లులు పాల్గొన్నారు.

# క్రాకర్స్ అక్రమ నిల్వలు చేసిన, విక్రయించిన కఠిన చర్యలు

**- సిఐ భీమా నాయక్**

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**



ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు, కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ల ఆదేశాలతో పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, ఎస్సై టి కిషోర్ బాబు తమ సిబ్బందితో కలిసి పామూరు పట్టణంలోని పలు క్రాకర్స్(టపాకాయల)దుకాణాలను పరిశీలించారు. టపాకాయలు ఫ్యాన్సీ దుకాణాలలో కూడా అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో వారు పట్టణంలోని పలు ఫ్యాన్సీ దుకాణాలను సైతం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా చట్ట విరుద్ధంగా టపాకాయలు నిల్వలు చేసిన, విక్రయిస్తున్న కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు.విపత్తు జరిగి అగ్ని ప్రమాద నివారణ సాధనాలు సిద్ధంగా ఉంచాలి ఏదైనా విపత్తు సంభవిస్తే వెంటనే స్పందించేలా మాక్ డ్రిల్ నిర్వహించి, మంటలను అదుపు చేయడానికి ఉపయోగించే సాధనాలను వారు పరిశీలించడం జరిగింది. రాబోవు దీపావళి పండుగ సందర్భంగా ఎవరైనా లైసెన్స్ లేకుండా క్రాకర్స్, మందు గుండు సామాగ్రిలను నిల్వ ఉంచడం కానీ విక్రయించడం కానీ చేపట్టినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 24/ 7 పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టపాకాయల వ్యాపారులు, స్థానిక పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన అధికారులు

**చీమకుర్తి ప్రజలకి చేరువ ప్రతినిధి**




శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా, పి. గుడిపాడు గ్రామపంచాయతీ లో డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్, డ్రైనేజీలు పరిశీలన, అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకొనుట చర్యలుమొదలగు విషయాలపై పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది ఎంపీడీవో సూచించారు.వర్షభావ పరిస్థితులు ఉన్నందున ప్రతి గ్రామపంచాయతీలో పరిశుభ్రత పాటించాలని, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, త్రాగునీరుకి ఏ లాంటి సమస్య రాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలనీ, ఈ విషయాలపై ప్రజల అవగాహన పెంపొందించాలని, వైద్య సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో ఆదేశించారు.